హామీల సంగతి తేల్చాకే.. రండి

- మహారాష్ట్ర ముఖ్యమంత్రికి మరాఠా సంఘాల నిరసన సెగ
- కార్యక్రమాన్ని రద్దు చేసుకున్న ఫడ్నవీస్

ముంబయి: గత అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలను అమలుపర్చాలని కోరుతూ మరాఠా సంఘాలు నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. షోలాపూర్ జిల్లాలోని పండ రీపూర్‌లో ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సోమవారం ఏకాదశి పూజకు రావాల్సి ఉండగా నిరసనల నేపథ్యంలో ఆయన తన కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు. విద్య, ఉద్యోగ రంగాల్లో తమకు రిజర్వేషన్లు కల్పించాలని మరాఠాలు కొంతకాలంగా ఆందోళన చేస్తున్నారు. సామాజికంగా, ఆర్థికం గా వెను కబాటులో ఉన్న తమ వర్గాలను వృద్ధిలోకి తీసుకొస్తామని గత అసెంబ్లీ ఎన్ని కల సమయంలో బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవే ర్చాలని మరాఠా సంఘా లు కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నాయి. రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిష న్‌కు దాదాపు 4 లక్షల వినతిపత్రాలు ఇచ్చి నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సకల్ మరాఠా సమాజ్ (ఎస్‌ఎం ఎస్) నాయకుడు మౌళి పవార్ తెలిపారు.

గౌరీ లంకేశ్ హత్య కేసులో మరో ఇద్దరి అరెస్టు

బెంగళూరు : గౌరీ లంకేశ్ హత్య కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) మరో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నది. తాజాగా అరెస్టు చేసిన ఇద్దరు నిందితులు అమిత్, గణేశ్‌లను అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్‌ముందు సోమవారం ఉదయం హాజరుపరిచారు. ఆగస్టు 6 వరకూ కోర్టు వీరికి పోలీసు కస్టడీ విధించింది. దీంతో ఈ హత్య కేసులో అరెస్టయిన వారి సంఖ్య 9కి చేరింది. గతేడాది సెప్టెంబరు 5న తన నివాసంలో లంకేశ్ హత్యకు గురైన విషయం తెలిసిందే.

అంబేద్కర్ విగ్రహం ధ్వంసం

భోపాల్: మధ్యప్రదేశ్‌లో అంబేద్కర్ మరో విగ్రహం ధ్వంసమయ్యింది. షాజపుర జిల్లాలోని కలిసింధ్ గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో విగ్రహం ధ్వంసమయ్యిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఘటనాస్థలిలో కళ్లద్దాలు, పలు ఆయుధాలు లభించాయి. విషయం తెలుసుకున్న గ్రామంలోని దళితులు విగ్రహం వద్ద పెద్ద సంఖ్యలో గుమిగూడి, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఐదు నెలల పిండాన్ని బ్యాగ్‌లో వేసుకొని...

- లైంగికదాడి ఘటనపై ఫిర్యాదుకు పోలీస్‌స్టేషన్

అమ్రోహా : ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహాలో ఒళ్లు గగుర్పాటుకు గురిచేసే ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ మహిళ ఐదు నెలల అబార్షన్ పిండాన్ని బ్యాగ్‌లో వేసుకొని తనపై జరిగిన లైంగికదాడి ఘటనపై ఫిర్యాదుచేసేందుకు పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళింది. ఆరు నెలల క్రితం తనకు గర్భనిరోధక మాత్రలను బలవంతంగా వేసి మరీ తనపై లైంగికదాడికి పాల్పడ్డాడనీ ఆమె ఆరోపించింది. ఐదు నెలల గర్భవతి అయిన తనకు బలవంతంగా అబార్షన్ చేయించినట్టు ఫిర్యాదులో పేర్కొంది. 'ఆమెను వివాహం చేసుకోవడం ఇష్టంలేని నిందితుడు బలవంతంగా అబార్షన్ చేయించాడు' అని పోలీసు అధికారి ఒకరు చెప్పారు. నిందితుడు పరారీలో ఉన్నాడనీ, త్వరలో అతడ్ని అదుపులోకి తీసుకుంటామని అన్నారు.

"బీసీ"ల బుక్ ఆవిష్కరించిన డీజీపీ



నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

బీసీ కమిషన్ చైర్మెన్ రచించిన "బీసీ" ల సమగ్ర వికాసం, ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు అనే పుస్తకాన్ని డీజీపీ మహేందర్ రెడ్డి ఆవిష్కరించారు. సోమవారం డీజీపీ కార్యాలయంలో చైర్మెన్ బీఎస్ రాములు, సభ్యులు వకుళాభరణం కృష్ణమోహన్, డాక్టర్ ఆంజనేయులు గౌడ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాజ్యాంగంలోని సామాజిక ప్రయోజ నాలు, బహుజనుల హక్కులకు సంబంధించి చర్చించారు.

'బీజేపీకి, ఎంఐఎంకు పెద్ద తేడా ఏమీ లేదు'

నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్

బీజేపీ వల్ల ముస్లింలకు ఎలాంటి మతపరమైన నష్టాలు, కష్టాలు, బాధలు ఉన్నాయో, పాతబస్తీలో ఎంఐఎంతో కూడా అంత కంటే ఎక్కువ కష్టాలు ఉన్నాయని టీపీసీసీ కార్యదర్శి సలీమ్ చెప్పారు. గత కొన్నేం డ్లుగా ఎంఐఎం ముస్లింను మోసం చేస్తోందన్నారు. అలాంటి ఎంఐఎం నేతలకు కాంగ్రెస్‌ను విమర్శించే నైతిక హక్కు లేదని ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. బీజేపీ మతతత్వాన్ని రెచ్చగొట్టి ఓట్ల రాజకీయం చేస్తుంటే ఎంఐఎం ముస్లిం మతతత్వాన్ని రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందుతుందన్నారు.

గడీల పాలన నుంచి తెలంగాణను విముక్తి చేయాలి : ప్యాట రమేష్

రాష్ట్రంలో గడీల పాలన కొనసాగుతుందని, దాన్నించి తెలంగాణ రాష్ట్రాన్ని విముక్తి చేయాలని టీపీసీసీ అధికార ప్రతినిధి ప్యాట రమేష్ చెప్పారు. వెయ్యి అబద్ధాలు...వందల మోసాలతో టీఆర్ఎస్ పాలన కొన సాగుతుంటే 5వ ర్యాంక్ ఎలా వచ్చిందని ప్రశ్నించారు. కమ్యూనిస్టుల పాలనలో ఉన్న కేరళ సుపరిపాలనలో మొదటి స్థానంలో ఉందన్నారు. మోడీతో స్నేహం ఉండడం వల్లే ఐదవ ర్యాంకు వచ్చిందన్నారు. రాష్ట్రం ఇసుక, డ్రగ్స్,కల్తీ మాఫియాలకు అడ్డంగా మారిందని, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలపై దాడులు, స్థానిక సంస్థలు నిర్వీర్యం, నిరుద్యోగ సమస్య, రోడ్లలన్నీ అధ్వాన్నం, పేపర్ లీకేజీలు ఇలా అనేక రంగాల్లో ఈ ప్రభుత్వం విఫలమైందన్నారు.

నల్లగొండ సర్వశిక్షాభియాన్‌లో అక్రమాలు

సర్వ శిక్షాభియాన్‌లో వికలాంగుల విద్యార్థులకు అందాల్సిన 14 సీఆర్‌టీ, పీజీసీఆర్‌టీ పోస్టులను వికలాంగులకు కాకుండా జనరల్ మహి ళా అభ్యర్థులకు కేటాయించారని, దీనిపై సీఐడీ విచారణ జరిపించాలని టీపీసీసీ వికలాంగుల చైర్మెన్ ముత్తినేని వీరయ్య డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారు పట్టించుకోలేదని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వికలాంగుల చట్టాన్ని ఉల్లఘించి అధికారులు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు.

ప్రస్తుతం పనిచేస్తున్న వారితోనే పంచాయతీ కార్యదర్శుల పోస్టులను భర్తీ చేయాలి

- గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల జేఏసీ

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

త్వరలో భర్తీ చేయబోయే పంచాయతీ కార్యదర్శుల పోస్టులను ప్రస్తుతం పనిచేస్తున్న కారోబార్లు, బిల్ కలెక్టర్లతోపాటు అనుభవం, అర్హత కలిగిన వారితోనే భర్తీ చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల జేఏసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు జేఏసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు పాలడుగు భాస్కర్, శ్రీపతిరావు, యజ్ఞ నారాయణ, కె.భాస్కర్, కె.రవిచంద్ర, పి.అరుణ్‌కుమార్ సోమవారం ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం పనిచేస్తున్న, అర్హత కలిగిన వారితోనే పోస్టులను భర్తీ చేయాలంటూ గతంలో ప్రభుత్వాన్ని కోరామని వారు ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆ విషయాన్ని పరిగణనలోకి తీసుకోని సీఎం... పోస్టుల భర్తీ ప్రకటన విడుదల చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. పంచాయతీల్లోని ఉద్యోగులు, కార్మికుల వేతనాలను పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం నుంచి నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నామని తెలిపారు. అయితే జేఏసీతో చర్చించి, సమ్మెను పరిష్కరించాల్సిన ప్రభుత్వం... అందుకు భిన్నంగా వ్యవహరించటం శోచనీయమని విమర్శించారు.

దోస్త్ తుదివిడత కౌన్సెలింగ్ నేడు ఖరారు

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాష్ట్రంలో డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) తుది విడత కౌన్సెలింగ్ నిర్వహణపై మంగళవారం ఖరారయ్యే అవకాశముంది. మంగళవారం దోస్త్ అధికారులు సమావేశమవుతున్నారు. ఇప్పటి వరకు డిగ్రీ సీటు పొందని వారు, రిజిస్ట్రేషన్ చేసుకున్నా సీటు లభించని వారికి మరోసారి అవకాశం ఇవ్వాలని అధికారులు సమాలోచన చేస్తున్నారు. ఇంకోవైపు ప్రయివేటు డిగ్రీ కాలేజీల్లో చేరేందుకు స్పాట్ అడ్మిషన్లపైనా అధికారులు మంగళవారం నిర్ణయం తీసుకునే అవకాశముంది.

మహిళలపై, బాలికలపై పెరుగుతున్న హింస

- ఐద్వా జాతీయ నాయకురాలు టి.జ్యోతి

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

మహిళలు, బాలికలపై పెరుగుతున్న హింసకు వ్యతిరేకంగా ఉద్యమించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జాతీయ నాయకురాలు టి. జ్యోతి పిలుపునిచ్చారు. కెప్టెన్ లక్ష్మిసెహగల్ ఆరో వర్ధంతి సందర్భంగా వీరనారీ ఐలమ్మ భవన్‌లో బి. హైమావతి అధ్యక్షతన 'మోడి నాలుగేండ్ల పాలన–మహిళల పరిస్థితి' అనే అంశంపై సెమినార్ జరిగింది. లక్ష్మీసెహగల్ ఫోటోకి ఆల్ ఇండియా నాయకులు టి. జ్యోతి పూలమాల వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్ర పోరాటంలో పనిచేసిన ధీరవనిత కెప్టెన్ లక్ష్మి సెహగల్ 1914లో తమిళనాడులో జన్మించారని తెలిపారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ రెజిమెంట్లోలో పని చేశారని గుర్తుచేశారు. ఉత్తరప్రదేశ్‌లోని మురికివాడల నుండి నగరాల వరకు మమ్మీ అని పిలిపించుకొని కార్మిక, కర్షక మహిళల కోసం ఆస్పత్రిని స్థాపించి వారి ఆరోగ్యం కోసం పరితపించిన మహిళ అని కొనియాడారు. ఆమె ఆరో వర్ధంతి సందర్భంగా రాష్ట్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో 'మహిళలు, బాలికలపై పెరుగుతున్న దారుణాలు, హింసాకాండకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని, ఆర్ఎస్ఎస్–బీజేపీ ప్రభుత్వం నిందితులను ఆధరించడం, మద్దతివ్వడాన్ని ప్రతిఘటిస్తామని' ప్రమాణం చేశారు. ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ నాలుగేండ్ల బీజేపీ పాలనలో పసిపిల్లలు, మహిళలు, అభ్యుదయ వాదులు, రచయిత్రులపై దాడులు, హింస విపరీతంగా పెరిగాయని విమర్శించారు. దాడులను అరికట్టడంలో ఎన్‌డీఏ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. కెవిఎన్ ఆశాలత మాట్లాడుతూ లక్ష్మి సెహకల్ స్ఫూర్తితో ముందుకు పోతామని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బి. సరళ, ఎన్. రత్నమాల, డి.ఇందిర, పి.ప్రభావతి, ఎం.భారతి, ఎం.లక్ష్మమ్మ, కె.మహేశ్వరీ, ఎం. వినోద, తదితరులు పాల్గొన్నారు. సోమవారం మృతిచెందిన మోటూరు ఉష (మోటూరు ఉదయం గారి కూతురు) చనిపోయారు. ఆమె కుటుంబానికి ఐద్వా రాష్ట్ర కమిటీ సంతాపం ప్రకటించింది.

ఉధృతమైన లారీల సమ్మె

- నేడు పెట్రోల్, డీజిల్ లారీల నిలుపుదల
- కేంద్రం దిగిరాకుంటే... పాలు, నీళ్లు కూడా నిలిపేస్తాం: ప్రయివేటు రవాణా యాజమాన్య సంఘాల హెచ్చరిక

నవతెలంగాణ–హైదరాబాద్‌బ్యూరో

దేశవ్యాప్తంగా లారీల సమ్మె ఉధృతమౌతోంది. నాలుగు రోజులుగా సమ్మె కొనసాగుతున్నా కేంద్రప్రభుత్వం పట్టించుకోకపోగా, లోక్‌సభలో మోటారు వాహన చట్ట సవరణ బిల్లును చర్చకు పెట్టింది. దేశ రవాణా రంగానికి ఉరితాడు వంటి ఈ బిల్లును తక్షణం ఉపసంహరించుకోవాలనే డిమాండ్‌ను కూడా లారీ యజమానుల సంఘాలు చేస్తున్నాయి. దానితో పాటే పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తేవాలని, థర్డ్‌పార్టీ ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గించాలని డిమాండ్ చేస్తున్నాయి. కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా మంగళవారం ఒక్కరోజు దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు అఖిలభారత మోటారు ట్రాన్స్‌పోర్ట్ కాంగ్రెస్ (ఏఐఎమ్‌టీసీ) దక్షిణాది రాష్ట్రాల కన్వీనర్ గోపాలనాయుడు తెలిపారు. ఈ పిలుపు మేరకు రాష్ట్రంలో కూడా పెట్రోల్, డీజిల్ రవాణాను నిలిపివేస్తున్నామని తెలంగాణ పెట్రోలియం ట్యాంక్ ట్రక్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎమ్ రాజశేఖరరెడ్డి, సయ్యద్ ఆరిఫ్ ఉల్ హసన్ తెలిపారు. సోమవారంనాడు వారు మీడియాతో మాట్లాడారు. పెట్రోల్, డీజిల్‌ను బంకులకు సరఫరా చేసే తమపై కూడా ఆర్థికభారాలు పడుతున్నాయని, వాటిని తక్షణం జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌తో సింగిల్‌పర్మిట్ సమస్యను తెలంగాణ ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. వీరు మీడియాతో మాట్లాడుతున్న సమాచారం తెలిసిన వెంటనే తెలంగాణ లారీ యజమానుల సంఘం గౌరవాధ్యక్షులు, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అక్కడికి వచ్చారు. రాష్ట్రప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏమీ మాట్లాడవద్దని చెప్పి, వారిని సెక్రటేరియట్‌కు తీసుకెళ్లారు. అక్కడ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషీకి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ వైఖరిని తప్పుపట్టారు. సింగిల్ పర్మిట్ విషయంలో తెలంగాణ ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తున్నా...ఆంధ్రప్రదేశ్ మొండివైఖరి అవలంబిస్తోందని ఆరోపించారు. ఏపీ సర్కారు మెడలు వంచుతామని హెచ్చరించారు. కేంద్రం తమను చర్చలకు ఆహ్వానించి, సమస్యను పరిష్కరించకుంటే దేశవ్యాప్తంగా పాలు, నిత్యావసర వస్తువులు సహా అన్నింటి రవాణా బంద్ చేస్తామని ఏఐటీఎమ్‌సీ నాయకులు హెచ్చరించారు.

పాడైన మోకాలి చిప్పకు అరుదైన చికిత్స

- ఆస్టియోటామీ, ఆర్థరైటిస్ వల్ల రెండేండ్ల నుంచి నడకకు దూరం

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

సోమాలియా దేశానికి చెందిన ఓ మహిళకు అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సను విరించి ఆస్పత్రి వైద్యులు నిర్వహించారు. ఈ శస్త్రచికిత్స ద్వారా ఆమె పూర్వస్థితికి చేరుకుని చక్కగా నడవగలుగుతున్నారు. మెకాలి ఆర్థరైటీస్‌తో గత రెండేండ్ల నుంచి ఆమె నడకకు దూరమైనప్పటికీ ప్రస్తుతం మామూలు స్థితికి చేరుకోవడం విశేషమని వైద్యులు తెలిపారు. ఆస్టియోటొమి (ఎముక విచ్ఛేదనం), మోకాలి మార్పిడి శస్త్రచికిత్సతో పాటు ఆర్థరైటిస్ వల్ల పూర్తిగా నడవలేని స్థితి నుంచి వేగంగా అడుగులు వేయడం సాధారణమైన విషయం కాదన్నారు. గతంలో మోకాలి మార్పిడి శస్త్రచికిత్స వల్ల 51 ఏండ్ల ఖడిజో ఉస్మాన్ కుడికాలు దెబ్బతింది. కనీవినీ ఎరుగని రీతిలో మోకాలి చిప్ప లోపలికి (మాసివ్ వారస్ డిఫార్మటీ) తిరిగిపోయింది. దీంతో మోకాలి ఆర్థరైటిస్ ఏర్పడి రెండు కాళ్ల చచ్చుబడిపోయాయి. కుడికాలు అతుక్కోవడంలో పొరపాటు జరిగింది. 45 డిగ్రీల కోణంలో ఎముక అతుక్కుంది. ఆమెకు మళ్లీ శస్త్రచికిత్స చేసి బాగుచేయడం సాధ్యం కాదని విదేశాల్లోని డాక్టర్లు తేల్చి చెప్పారు. విరించి ఆస్పత్రిని సందర్శించిన బాధితురాలు ప్రత్యేక ఎక్స్ రే తీశారు. ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించారు. ఆర్థోపెడిక్ సర్జన్స్, రేడియాలజీ టీం సభ్యులు కుడికాలు కీలు అతుకు లోపభూయిష్టంగా ఉండటంతో సరిచేశారు. 45 డిగ్రీల కోణంలో

కుడికాలు ఉండటంతో ప్రత్యేక చికిత్సా విధానం ద్వారా వైద్యులు కుడికాలును మెరుగుపర్చారు. ఈ సందర్భంగా ఆస్పత్రి జాయింట్ రిప్లేస్‌మెంట్ , నీ సర్జన్ డాక్టర్ ఆదిత్య కపూర్ మాట్లాడుతూ స్థూలకాయంతో బాధపడుతున్న బాధితురాలు కుడికాలుకు భారీ వైకల్యం ఉండటం అత్యంత అరుదైన కేసుగా చెప్పారు. స్థూలకాయం వల్ల ఆమె ఎటువంటి పనిచేయకపోవడం వల్ల ఎముక కూడా బలహీనంగా మారింది. దీనికితోడు ఆర్థరైటిస్ ఉంది. ఈ రోగికి వెన్నుపూసలో సమస్య ఉంది. శస్త్రచికిత్సను డాక్టర్ ఆదిత్య కపూర్ నాయకత్వంలో రెండున్నరగంటల్లో చేశామని తెలిపారు.

సహజ వనరులను కాపాడుకుందాం

- ప్రభుత్వానికి పారిశ్రామిక రంగం నుంచి మద్దతు:

అధికారుల సమావేశంలో ప్రకటించిన ఫాట్ ప్సీ ప్రతినిధులు

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

ప్రభుత్వ తలపెట్టిన పర్యావరణ రక్షణకు తమ వంతు సహకారం అంది స్తామని ఫాటప్సీ ప్రతినిధులు అనిల్‌రెడ్డి, సంజయ్‌కపూర్ ప్రకటించారు. నాలుగో విడత హరితహారంపై అరణ్యభవన్‌లో సమావేశం జరిగింది. ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ప్రతినిధులతో సీఎం కార్యాలయంతో పాటు, అటవీ శాఖ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఫెడరేషన్‌లో సభ్యులుగా ఉన్న పరిశ్రమలు, పారిశ్రామిక ప్రాంతాలు, రెసిడెన్షియల్ కాలనీల్లో హరితహారం చేపట్టడంపై ప్రధానంగా చర్చ జరిగింది. ఆకుపచ్చ రాష్ట్రం దిశగా ముఖ్యమంత్రి చొరవను పారిశ్రామికవేత్తలు ప్రశంసించారు. కాలుష్యానికి చెక్ పెట్టేందుకు హైదరాబాద్‌తో పాటు, శివారు ప్రాంతాల్లోని పారిశ్రామికవాడల్లో విరివిగా మొక్కల పెంపకం చేపట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. నల్లమల అటవీ ప్రాంతంలో ఇటీవల తీసుకున్న పర్యావరణహిత చర్యలను అమ్రాబాద్ టైగర్ రిజ ర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ వినోద్ కుమార్ వివరించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు నల్లమలకు అతి పెద్ద ప్రమాదకారిగా ఉన్న విషయాన్ని వెల్లడించారు. స్పందించిన గవర్నింగ్ బాడీ సభ్యుడు అనిల్ రెడ్డి నల్లమలతో పాటు అటవీప్రాంతాల్లో ప్లాస్టిక్ వ్యర్థాల నియం త్రణ కోసం కాటన్ బ్యాగులను ఫాట్ ఫ్సీ తరపున సరఫరాకు, అలాగే అక్కడ పోగవుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైకిల్ కోసం ప్రత్యేకంగా సహక రిస్తామని హామీ ఇచ్చారు. ఫాట్ ప్సీ ప్రతినిధుల బందం ప్రత్యేకంగా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో పర్యటించాలని అధికారులు కోరటంతో వారు అంగీకరించారు.

పంచాయతీరాజ్ వ్యవస్థపై సీఎం నిర్ణయం భేష్

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

పంచాయతీరాజ్ వ్యవస్థపై సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయంపై రాష్ట్ర మం డల పరిషత్తు అభివద్ధి అధికారుల సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు సం ఘం అధ్యక్షులు బి. రాఘవేంద్రరావు, అసోసియేట్ అధ్యక్షులు శేషాద్రి, ఎం. శ్రీని వాస్, గోపాల్‌నాయక్‌లు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రతి గ్రామపంచాయతీకి ఒక్కో పంచాయతీ కార్యదర్శి చొప్పున 9,200 నియమిస్తామని సీఎం నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీంతో పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువై మెరుగైన సేవలు అందించడంలో తోడ్పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు, మంత్రి జూపల్లికి ఉన్నతాధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

శ్రీశైలంలో కొనసాగుతున్న ఇన్‌ఫ్లో

- 82 టీఎంసీలకు చేరిన నీటి నిల్వ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి

శ్రీశైలం రిజర్వాయర్‌లో నీటి ప్రవాహం కొనసాగుతున్నది. సోమవారం సాయంత్రానికి ఈ ప్రాజెక్టులో ఇన్‌ఫ్లో 1,77,279 క్యూసెక్కులుగా నమోదయింది. జూరాల నుంచి 1,50,564 క్యూసెక్కులు, తుంగభద్ర నుంచి 64,797 క్యూసెక్కుల నీరు విడుదల చేయటంతో మంగళవారానికి శ్రీశైలంలో నీటి మట్టం మరింత పెరిగే అవకాశం ఉన్నది. శ్రీశైలం రిజర్వాయర్‌లో పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా గత ఐదు రోజులుగా ఇన్‌ఫ్లో కొనసాగుతుండటంతో ప్రస్తుత నీటి మట్టం 851 అడుగులకు చేరింది. కర్నాటక లోని ఆల్మట్టి డ్యాం నుంచి 1,77,266 క్యూసెక్కుల నీరు సోమవారం సాయంత్రం విడుదల చేయగా నారాయణపూర్ నుంచి 1,567,560 క్యూసెక్కులు విడుదల చేశారు.

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఎంఫిల్, పీహెచ్‌డీ ప్రవేశాల కోసం ఈనెల 29న నిర్వహించే రాత పరీక్ష వాయిదా పడింది. అంబేద్కర్ వర్సిటీలో ఎంఫిల్, పీహెచ్‌డీ ప్రవేశాల కోసం నిర్వహించే రాతపరీక్షను సెప్టెంబర్ 2న నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇతర వివరాలకు www.braouonline.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

NISHITHA COLLEGE OF ENGINEERING & TECHNOLOGY
(APPROVED BY AICTE, AFFILIATED TO JNTU
(Accredited by NAAC with A Grade)
Lemoor (V) Kanudur (M) R.R District. Ph.9553480999, 9000001299

SPOR ADMISSIONS IN B.TECH II YEAR UNDER LTERAL ENTRY 2018-19
The following Vacancies are available in different Branches .

BRANCH	CSE	ESE	EEE	Mec.
INTAKE	120	120	60	60

Interested candidates are requested to report for SPOT admission with all Original Certificates on 24.07.2018 at 11:00 AM in the College Premises. The Students who have not taken admission so far are only eligible. Selected Candidates have to pay the Tuition Fee of Rs.48000/- excluding miscellaneous fee.
Sd/- Principal

నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ బెంచ్ వారి సమక్షంలో, హైదరాబాద్ వద్ద
(ఒరిజినల్ న్యాయపరిధి)
కంపెనీ దరఖాస్తు సం.సిపి.(సిఎఎ) 336/230/హెచ్‌డిబి ఆఫ్ 2018
కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 230 & 232 విషయంలో
మరియు
రామ్‌శ్రీ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో
మరియు
స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్ విషయంలో
వీరి మధ్య
రామ్‌శ్రీ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫెరర్-1)
మరియు
1. డిజైన్ & బిల్ట్ టెక్నాలజీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫెరర్-2)
2. రామ్‌శ్రీ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫెరీ)
రామ్‌శ్రీ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ దరఖాస్తుదారు
కంపెనీల చట్టం, 1956 క్రింద ఇన్‌కార్పొరేట్‌అయిన కంపెనీ, దీని రిజిస్టర్డు ఆఫీసు: ప్లాట్ నం.853/హెచ్, రోడ్ నం.44, పెద్దం టెంపుల్ దగ్గర, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500032, తెలంగాణ వద్దగలిగియుండి దీని ప్రతినిధియైన దీని డైరెక్టర్
శ్రీ కళ్యాణ్ మేరెడ్డి (ట్రాన్స్‌ఫెరర్-2)

పిటీషన్ యొక్క ప్రకటన

రామ్‌శ్రీ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో రామ్‌శ్రీ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్, డిజైన్& బిల్ట్ టెక్నాలజీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ యొక్క స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్ ఆమోదం కొరకు కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 230-232 క్రింద పిటీషన్‌ను 18 జులై, 2018న పిటీషనర్ కంపెనీ తరపున అధీకృత ప్రతినిధి ద్వారా ప్రవేశపెట్టబడినది, మరియు సదరు పిటీషన్‌ను నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ యొక్క గౌరవ ట్రిబ్యునల్ బెంచ్ సమక్షంలో విచారించుటకు గురువారం, 2 ఆగస్టు, 2018గా నిర్ణయించబడినది. సదరు పిటీషన్‌కు మద్దతుగా లేదా వ్యతిరేకంగా అభిప్రాయ పడు ఎవరైనా వ్యక్తి, పిటీషన్ విచారణకు నిర్ణయించిన తేదీకి రెండు రోజుల ముందు ఆలస్యం కాకుండా పిటీషనర్ వారి అధీకృత ప్రతినిధికి చేరుకొనునట్లుగా అతని పేరు& చిరునామాతో అతని లేదా అతని అడ్వకేట్ సంతకం, అభిప్రాయ నోటీసును పంపించవలెను. ఏదైతే, అతను పిటీషన్‌ను వ్యతిరేకించిన, ఆక్షేపణకుగల కారణాలు లేదా అతని అఫిడెవిట్ యొక్క కాపిని అట్టి నోటీసును సమర్పించవలెను. పిటీషన్ యొక్క కాపిని దాని కొరకు నిర్ణీత ఛార్జీల చెల్లింపుపై దానిని కోరు ఎవరైనా వ్యక్తి క్రింది సంతకందారునికి సమర్పించవచ్చును.

సం/- (శిల్పా జైన్)
పిటీషనర్ తరపున అధీకృత ప్రతినిధి
చిరునామా: 202, పావని అనెక్స్,
రోడ్ నం.2, బంజారాహిల్స్,
హైదరాబాద్-34 (సెల్ నం.7013078747)
తేది: 20.07.2018
ప్రదేశం: హైదరాబాద్

నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ బెంచ్ వారి సమక్షంలో, హైదరాబాద్ వద్ద
(ఒరిజినల్ న్యాయపరిధి)
కంపెనీ దరఖాస్తు సం.సిపి.(సిఎఎ) 337/230/హెచ్‌డిబి ఆఫ్ 2018
కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 230 & 232 విషయంలో
మరియు
డిజైన్ & బిల్ట్ టెక్నాలజీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో
మరియు
స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్ విషయంలో
వీరి మధ్య
డిజైన్ & బిల్ట్ టెక్నాలజీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫెరర్-2)
మరియు
1. రామ్‌శ్రీ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫెరర్-1)
2. రామ్‌శ్రీ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫెరీ)
డిజైన్ & బిల్ట్ టెక్నాలజీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ దరఖాస్తుదారు
కంపెనీల చట్టం, 1956 క్రింద ఇన్‌కార్పొరేట్‌అయిన కంపెనీ, దీని రిజిస్టర్డు ఆఫీసు: ప్లాట్ నం.853/హెచ్, రోడ్ నం.44, పెద్దం టెంపుల్ దగ్గర, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500032, తెలంగాణ వద్దగలిగియుండి దీని ప్రతినిధియైన దీని డైరెక్టర్
శ్రీ మారెడ్డి రెడ్డి రమేశ్ (ట్రాన్స్‌ఫెరర్-2)

పిటీషన్ యొక్క ప్రకటన

రామ్‌శ్రీ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో రామ్‌శ్రీ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్, డిజైన్& బిల్ట్ టెక్నాలజీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ యొక్క స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్ ఆమోదం కొరకు కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 230-232 క్రింద పిటీషన్‌ను 18 జులై, 2018న పిటీషనర్ కంపెనీ తరపున అధీకృత ప్రతినిధి ద్వారా ప్రవేశపెట్టబడినది, మరియు సదరు పిటీషన్‌ను నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ యొక్క గౌరవ ట్రిబ్యునల్ బెంచ్ సమక్షంలో విచారించుటకు గురువారం, 2 ఆగస్టు, 2018గా నిర్ణయించబడినది. సదరు పిటీషన్‌కు మద్దతుగా లేదా వ్యతిరేకంగా అభిప్రాయ పడు ఎవరైనా వ్యక్తి, పిటీషన్ విచారణకు నిర్ణయించిన తేదీకి రెండు రోజుల ముందు ఆలస్యం కాకుండా పిటీషనర్ వారి అధీకృత ప్రతినిధికి చేరుకొనునట్లుగా అతని పేరు& చిరునామాతో అతని లేదా అతని అడ్వకేట్ సంతకం, అభిప్రాయ నోటీసును పంపించవలెను. ఏదైతే, అతను పిటీషన్‌ను వ్యతిరేకించిన, ఆక్షేపణకుగల కారణాలు లేదా అతని అఫిడెవిట్ యొక్క కాపిని అట్టి నోటీసును సమర్పించవలెను. పిటీషన్ యొక్క కాపిని దాని కొరకు నిర్ణీత ఛార్జీల చెల్లింపుపై దానిని కోరు ఎవరైనా వ్యక్తి క్రింది సంతకందారునికి సమర్పించవచ్చును.

సం/- (శిల్పా జైన్)
పిటీషనర్ తరపున అధీకృత ప్రతినిధి
చిరునామా: 202, పావని అనెక్స్,
రోడ్ నం.2, బంజారాహిల్స్,
హైదరాబాద్-34 (సెల్ నం.7013078747)
తేది: 20.07.2018
ప్రదేశం: హైదరాబాద్

ప్రకటన
డిక్యూ ఎంటర్‌టైన్‌మెంట్ (ఇంటర్నేషనల్) లిమిటెడ్
CIN: L92113TG2007PLC053585
రిజిస్టర్డు ఆఫీసు: 644, అరోర కాలనీ, రోడ్ నం.3, బంజారాహిల్స్,
హైదరాబాద్ – 500 034, తెలంగాణ– ఇండియా.
Website: www.dqentertainment.com, email: investors@dqentertainment.com
Tel: +91-40-23553726 & 27, Fax: +91-40-23552594
ఇందుమూలంగా సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 29 & 47 అనుసరించి ప్రకటన ఇవ్వడమేమనగా, జూన్ 30, 2018తో ముగిసిన త్రైమాసికం కొరకు కంపెనీ యొక్క ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు (స్టాండ్‌ఎలోన్& కన్సాలిడేటెడ్) ను పరిగణించుటకు, ఆమోదించుటకు మరియు రికార్డుపై తీసుకొనుటకుగాను హైదరాబాద్ వద్ద కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీస్ వద్ద శుక్రవారం ఆగస్టు 3, 2018న కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడుతుంది.
ఈ సమాచారం కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.dqentertainment.com పై మరియు స్టాక్ ఎక్స్ఛేంజీలు–బిఎస్ఇ లిమిటెడ్ www.bseindia.com వద్ద మరియు ఎన్ఎస్ఇ www.nseindia.com వద్ద కూడా అందుబాటులో ఉంటాయి.
డిక్యూ ఎంటర్‌టైన్‌మెంట్ (ఇంటర్నేషనల్) లిమిటెడ్ తరపున
తపస్ చక్రవర్తి
సిఎండి & సిఇఒ
ప్రదేశం: హైదరాబాద్
తేది: 23.07.2018

St.MARTIN'S ENGINEERING COLLEGE
Affiliated to JNTUH,(Private Un-Aided Non-Minority Institute)
Dhulapally,Secunderabad-500100, Website: www.smec.ac.in

ADMISSION NOTIFICATION FOR MBA "B" CATEGORY SEATS for the A.Y.2018-19

INTAKE	"B" CATEGORY
120	36

Application can be downloaded from college website (www.smec.ac.in) and also available in office from 9.00 a.m. to 3.30 p.m on working days. Application fee Rs. 500/- can be paid by cash or D.D. drawn in favour of **Principal, St.Martin's Engineering College.** Filled in applications should be submitted on or before 30-07-2018 at college office. The eligibility for admission as per the orders of the Govt. of Telangana. Tution Fee as fixed by TAFRC is 27400/- per annum.
SECRETARY

నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ బెంచ్ వారి సమక్షంలో, హైదరాబాద్ వద్ద
(ఒరిజినల్ న్యాయపరిధి)
కంపెనీ దరఖాస్తు సం.సిపి.(సిఎఎ) 338/230/హెచ్‌డిబి ఆఫ్ 2018
కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 230 & 232 విషయంలో
మరియు
రామ్‌శ్రీ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో
మరియు
స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్ విషయంలో
వీరి మధ్య
రామ్‌శ్రీ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్
మరియు
1. రామ్‌శ్రీ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫెరర్-1)
2. డిజైన్ & బిల్ట్ టెక్నాలజీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (ట్రాన్స్‌ఫెరర్-2)
రామ్‌శ్రీ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ దరఖాస్తుదారు
కంపెనీల చట్టం, 1956 క్రింద ఇన్‌కార్పొరేట్‌అయిన కంపెనీ, దీని రిజిస్టర్డు ఆఫీసు: ప్లాట్ నం.853/హెచ్, రోడ్ నం.44, పెద్దం టెంపుల్ దగ్గర, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500032, తెలంగాణ వద్దగలిగియుండి దీని ప్రతినిధియైన దీని డైరెక్టర్
శ్రీ మెరెడ్డి రెడ్డి రమేశ్ (ట్రాన్స్‌ఫెరర్-2)

పిటీషన్ యొక్క ప్రకటన

రామ్‌శ్రీ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో రామ్‌శ్రీ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్, డిజైన్& బిల్ట్ టెక్నాలజీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ యొక్క స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్ ఆమోదం కొరకు కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 230-232 క్రింద పిటీషన్‌ను 18 జులై, 2018న పిటీషనర్ కంపెనీ తరపున అధీకృత ప్రతినిధి ద్వారా ప్రవేశపెట్టబడినది, మరియు సదరు పిటీషన్‌ను నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ యొక్క గౌరవ ట్రిబ్యునల్ బెంచ్ సమక్షంలో విచారించుటకు గురువారం, 2 ఆగస్టు, 2018గా నిర్ణయించబడినది. సదరు పిటీషన్‌కు మద్దతుగా లేదా వ్యతిరేకంగా అభిప్రాయ పడు ఎవరైనా వ్యక్తి, పిటీషన్ విచారణకు నిర్ణయించిన తేదీకి రెండు రోజుల ముందు ఆలస్యం కాకుండా పిటీషనర్ వారి అధీకృత ప్రతినిధికి చేరుకొనునట్లుగా అతని పేరు& చిరునామాతో అతని లేదా అతని అడ్వకేట్ సంతకం, అభిప్రాయ నోటీసును పంపించవలెను. ఏదైతే, అతను పిటీషన్‌ను వ్యతిరేకించిన, ఆక్షేపణకుగల కారణాలు లేదా అతని అఫిడెవిట్ యొక్క కాపిని అట్టి నోటీసును సమర్పించవలెను. పిటీషన్ యొక్క కాపిని దాని కొరకు నిర్ణీత ఛార్జీల చెల్లింపుపై దానిని కోరు ఎవరైనా వ్యక్తి క్రింది సంతకందారునికి సమర్పించవచ్చును.

సం/- (శిల్పా జైన్)
పిటీషనర్ తరపున అధీకృత ప్రతినిధి
చిరునామా: 202, పావని అనెక్స్,
రోడ్ నం.2, బంజారాహిల్స్,
హైదరాబాద్-34 (సెల్ నం.7013078747)
తేది: 20.07.2018
ప్రదేశం: హైదరాబాద్

GAYATRI PROJECTS LIMITED
రిజిస్టర్ & కార్పొరేట్ ఆఫీసు: 6-3-1090, బి-1, టి.ఎస్.ఆర్.టవర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500 082
Tel.: +91 40 2331 0330 / 4284 / 4296 Fax: +91 40 2339 8435
E mail: cs@gayatri.co.in Web: www.gayatri.co.in
CIN : L99999TG1989PLC057289

వాటాదారులకు ప్రకటన

విషయం: (1) చెల్లించకుండా/క్లెయించేయకుండా మిగిలివున్న డివిడెండ్స్‌ను క్లెయిం చేయుటకు రిమైండర్.
(2) ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్, అండ్ ప్రొటెక్షన్ ఫండ్ (ఐఇపిఎఫ్) సస్పెన్స్ ఖాతాకు కంపెనీ యొక్క క్లెయించేయని ఈక్విటీ వాటాల బదిలీ.
(3) మీ హోల్డింగ్స్ పై పాన్ & బ్యాంక్ వివరాలు అప్‌డేషన్‌చేయుట తప్పనిసరి.
కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంసిఎ), భారత ప్రభుత్వం ద్వారా గుర్తించిన ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ (అకౌంటింగ్, ఆడిట్, ట్రాన్స్‌ఫర్& రిఫండ్) రూల్స్, 2016 (ది రూల్స్)తో చదువగల కంపెనీల చట్టం, 2013 (ది యాక్ట్) యొక్క నియమాలననుసరించి ఇందుమూలంగా ప్రకటన ఇవ్వబడుచున్నది.
కంపెనీల చట్టం, 2013 (ది యాక్ట్) యొక్క సెక్షన్ 124(5) ప్రకారం, ఏడు సంవత్సరాల కాలవ్యవధి కొరకు చెల్లించకుండా లేదా క్లెయించేయకుండా మిగిలివున్న అన్ని డివిడెండ్స్, ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ & ప్రొటెక్షన్ ఫండ్ (ఐఇపిఎఫ్)కు కంపెనీ బదిలీచేయవలసిన అవసరం ఉంది.
ఆర్థిక సం॥ 2009–10తో సహా అన్ని ఆర్థిక సంవత్సరాల వరకు సంబంధించి చెల్లించకుండా లేదా క్లెయించేయకుండా ఉన్న డివిడెండ్స్ చట్టం మరియు దాని రూల్స్ క్రింద అవసరమైనట్లుగా ఐఇపిఎఫ్‌కు ఇప్పటికే బదిలీచేయబడినవి. ఏవైతే 2009–10తో సహా మరియు అప్పటివరకు ఏడు వరుస సంవత్సరాలు లేదా అధిక (సంబంధిత వాటాలు) కొరకు డివిడెండ్‌కు సంబంధించిన అన్ని వాటాలు చెల్లించలేదు లేదా క్లెయించేయలేదు ఏవైతే ఐఇపిఎఫ్ పేరున కంపెనీకి బదిలీచేయబడినవి మరియు అట్టి వివరాలు కలిగియున్న నివేదిక కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.gayatri.co.in పై ఉంచబడినవి.
ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ (అకౌంటింగ్, ఆడిట్, బదిలీ& రిఫండ్) రూల్స్, 2016 (ది రూల్స్)తో చదువగల చట్టం యొక్క సెక్షన్ 124(6) అవసర మైనట్టు, సిఫారసుచేసినట్టుగా అట్టి వివరాలు కలిగియున్న నివేదికతోపాటు ఐఇపిఎఫ్ పేరున ఏడు వరుస సంవత్సరాలు లేదా అధికం (సంబంధిత వాటాలు) కొరకు ఏవైతే డివిడెండ్ విషయంలో అన్ని వాటాలు చెల్లించలేదు లేదా క్లెయిం చేయలేదు.
కంపెనీ లేఖ జులై 19, 2018 ఆధారంగా ఎవరి వాటాలైతే సరైన చర్యలు తీసుకొనుట కొరకు సదరు రూల్స్ క్రింద ఐఇపిఎఫ్ సస్పెన్స్ ఖాతాకు బదిలీచేయబడవలెనో అట్టి వ్యక్తిగతంగా సంబంధిత వాటాదారులకు తెలియజేయబడినది.
కంపెనీ యొక్క చెల్లించని/ క్లెయించేయని పూర్తి వివరాలు క్రింద రూపొందించిన రూల్స్ మరియు చట్టం క్రింద అవసరమైనట్లుగా దాని వెబ్‌సైట్ www.gayatri.co.in పై మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంసిఎ), భారత ప్రభుత్వ వద్ద ఉంచబడినవి.
డివిడెండ్స్ క్లెయించేయుటకు మీ అభ్యర్థనపై, 2010–11 తరువాత నుండి మీచే చెల్లించకుండా/ క్లెయించేయకుండ మిగిలిఉన్న ఏవేని ఉన్నట్లో, వెంటనే కార్వీ కంప్యూటర్‌షేర్ ప్రైవేట్ లిమిటెడ్ (కార్వీ), కంపెనీ యొక్క రిజిస్ట్రార్స్& వాటా బదిలీ ఏజెంట్స్‌కు దరఖాస్తుచేయవలెను.
సెప్టెంబర్ 10, 2018 నాటికి పైన చెప్పినట్టుగా డివిడెండ్స్ కొరకు మీ క్లెయింలు స్వీకరించబడని విషయంలో, మేము ఏవిధమైన తదుపరి నోటీసు లేకుండానే సదరు చట్టం యొక్క అవసరమైన దృష్ట్యా, ఈ విషయంలో రూల్స్‌లో నిర్దేశించిన విధానాలను పాటించుట ద్వారా 'ఐఇపిఎఫ్ సస్పెన్స్ ఖాతా'కు సంబంధిత వాటాలు బదిలీచేస్తాము.
వాటాదారుల దయచేసి గమనించవలసింది ఏమనగా, 'ఐఇపిఎఫ్ సస్పెన్స్ ఖాతాకు సంబంధిత వాటాల అట్టి బదిలీకు పర్యవసానంగా ఏవైతే తదుపరి డివిడెండ్స్‌తో సహా దాని క్రింద సంభవించు అన్ని తదుపరి ప్రయోజనాలు ఐఇపిఎఫ్‌కు జమచేయబడుతాయి.
తదుపరి దయచేసి వాటాదారులు గమనించవలసింది ఏమనగా, పై సదరు బదిలీచేయబడిన తరువాత, ఐఇపిఎఫ్ నుండి రిఫండ్స్‌ను సదరు రూల్స్ యొక్క రూల్ 7 యొక్క నియమాలతో సంబంధించి మాత్రమే క్లెయించేసుకోవచ్చును:
సెబీ సర్కులర్ తేది ఏప్రిల్ 20, 2018 ప్రకారం, పాన్ మరియు బ్యాంక్ ఖాతా వివరాలతో ఎవరి లెడ్జర్ ఫోలియోలైతే మ్యాప్‌చేయలేదో అట్టి వాటాదారులు సదరు ఫోలియోలతో దాని రిజిస్టరింగ్ కొరకు ఆర్‌టిఎ / కంపెనీకి వివరాలు తప్పనిసరిగా చూపవలసిందిగా కోరబడుచున్నది.
సదరు విషయం మరియు రూల్స్‌పై ఏవేని విచారణల కొరకు దయచేసి కంపెనీస్ రిజిస్ట్రార్స్ & వాటా బదిలీ ఏజెంట్స్‌ను కార్వీ కంప్యూటర్‌షేర్ ప్రైవేట్ లిమిటెడ్, ఎ ఆనందన్, కె. కార్వీ సెలెనియం టవర్ బి, ప్లాట్ నం.31-32, గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానకరామ్‌గూడ, హైదరాబాద్-500 032, టెలి నం.040-67161500, 040-67161565, ఇమెయిల్: einward.ris@karvy.com లేదా కంపెనీ యొక్క రిజిస్టర్డ్ ఆఫీసు వద్ద క్రింది సంతకందారున్ని సంప్రదించవచ్చును.

For Gayatri Projects Limited
సం/-
(సిఎస్.ఐ.వి.లక్ష్మి)
కంపెనీ సెక్రటరీ
ప్రదేశం: హైదరాబాద్
తేది: జులై 23, 2018